అరుదైన కళాపరిశేషముగల
చిత్రపటములు
వివిధ రకములలో వందలకొలది
స్టాకులో వున్నవి
కొంటిన్సకు వ్రాయండి:
Picture Novelties.
Putlighar, Amritsar.
3 (2-33)

ఆంధ్రపత్రిక.

మద్రాసు రేసులు
1946-47
జనవరి మీటింగు
14-1-47 మంగళవారము
వెంకటగిరి మహారాజ
మెమోరియల్ కప్

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 MONDAY 13th JANUARY 1947 No 241 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

పాకిస్థాన్‌నుకూడా చేర్చి సమస్త ముస్లిం రాజ్యకూట స్థాపన

ఏ దేశమైనాగాని ప్రపంచంపై ఏకైక ఆధిపత్యం వహించడానికి వీలులేకుండా చేయాలని బైరన్స్

"అంతర్జాతీయ శాసనాలద్వారా శాంతిని కాపాడాలి"

క్లీవ్‌లాండ్, జనవరి 11: "పరస్పరం సహకరించి, ధర్మగూర్చిన దృఢత్వంతో కృషిచేసినట్లయిన, ప్రపంచానికి శాశ్వతశాంతిని చేకూర్చవలసిన అవకాశం నమ్మకం, మన విజయోత్సవం జాతికంటె జాతి యిప్పుడు అధికంగా ఉంది" అని యునైటెడ్ స్టేట్సు విదేశాంగ వ్యవహార సమితి, టైమ్స్ (ఒక అమెరికన్ పత్రికా యాజమాన్యాన్ని రద్దుచేయు చేయబడ్డ సభలో ఉపన్యసిస్తూ జేమ్స్ బైరన్స్ అన్నాడు.) తన పదవినుండి విరమిస్తూ, అమెరికా విదేశాంగ రాజనీతికి నాయకుడుగా తన జీవితంలో బైరన్స్ చేసిన కట్టకడపటి ఉపన్యాసమిదే.

"శాంతికాలప్రపంచంలో వివిధ దేశాల మధ్య పరస్పర సహకారం నెలకొల్పుదమని గత సంవత్సరములు మనం చేసిన యత్నాలు అనుగడుగునా విఫలమయ్యేటట్లు కన్పించాయి. కాని మన యత్నాలలో కృతనిశ్చయంతో సంగరుకు పాల్గొనగలిగాం. యుద్ధంలో మంచికి ప్రదర్శించాం అలాగే శాంతికాలంలో కూడా ప్రదర్శించాలి. మన శక్తిని సమర్థవంతంగా ఉపయోగిస్తే ఒక్క మనవుత్పత్తి పౌరులకేగాదు ప్రపంచంలో ప్రజలకెల్లరికీ కూడా శాంతియుత ప్రపంచాన్ని అందు నానాటికీ విస్తృతమయ్యే మానవ స్వాతంత్ర్యాలను, అభివృద్ధియాన్ని మనం సంక్రమింపజేయగలిగిన వాళ్లమౌతాం. ఈ మానవ స్వాతంత్ర్యత్రి సాధనకే గత చరిత్రలో మనం కృషిచేశాం. దానే భవిష్యత్తులో యే త్యాగానికైనా మన ధర్మాన్ని మనం నిర్వర్తించాలి."

తన రాజీనామా విషయమై బైరన్స్ యేవిధమైన ప్రసక్తి తేలేదు తిరుగాడ రష్యాను గురించి మాట్లాడుతూ బైరన్స్ యిలా అన్నాడు.

"పరమాణుశక్తిని కట్టుబాటు చేయాలని అన్నిదేశాలు ఒప్పందద్వారా అంగీకరించినప్పుడు, యిందుకు భిన్నంగా యే

(2 వ పేజీ చూడుడు)



ఆయుధశాసన సవరణ

పటేల్ సంకల్పం

[ఆంధ్రపత్రిక' విశేషము]

న్యూఢిల్లీ, జనవరి 11: కేంద్రప్రభుత్వ హోంశాఖామంత్రి సర్దార్ పటేల్ భారతదేశ ఆయుధ శాసనాన్ని సవరణచేయడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. కత్తులు తయారుచేయడం, దగ్గర వుంచుకోవడం, వెంటతీసుకుపోవడం ఈ సవరణ ప్రకారం నేరమవుతుంది. ఇటీవల భారతదేశంలో చెలరేగిన మతకలహ అశాంతిలో కత్తులను దారుణంగా ప్రయోగించడం సంభవించింది. కాబట్టి ఈ శాసనాన్ని సవరణ చేయవలసిన అగత్యం ఏర్పడింది. మామూలుగా నిషేధించబడ్డవుండే కృపాణాలవిషయంలోకూడా కొన్ని నియమాలను ప్రభుత్వం ఢిల్లీరాష్ట్రంలో అమలుపరచబోతున్నది. ఢిల్లీ, పంజాబు రాష్ట్రాలతో తప్ప మిగతచోట్ల కృపాణాలవిషయమై కొన్ని నియమములు ఇప్పటికే అమలులో వున్నది. రేపు జరగబోతున్న బడ్జెట్ సమావేశంలో కేంద్రశాసనసభ ఈ సవరణచట్టాన్ని ఆమోదిస్తుంది.

ఇదే తన అభిమతమని అబ్దుల్లా రాజు ప్రకటన

టర్కీతో ట్రాన్స్‌జోర్డాన్ స్నేహ ఒడంబడిక

అంకారా, జనవరి 11: "ఇస్లాం మతానికి చెందిన సమస్త అరబ్బీరాజ్యాలను, టర్కీ, అఫ్ఘనిస్థానం, పర్షియా, ఉత్తరాఫ్రికా, భారతదేశంలో ముస్లింలీగు కోరుతున్న పాకిస్థాన్ మొదలైన ఆరబేతర రాజ్యాలను కలిపి సమగ్రమైన ఏకకూటంగా తయారు చేయవలెనన్నదే నా అభిమతం," అని ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా ఇక్కడ జరిగిన పత్రికావ్రతినిధుల సమావేశంలో ప్రకటించాడు. అబ్దుల్లా రాజుగారు ప్రస్తుతం టర్కీ అధ్యక్షుడు ఇనోనూ అతిథిగా ఇక్కడవున్నారు. టర్కీ-ట్రాన్స్‌జోర్డాన్‌ల మధ్య స్నేహఒడంబడిక చేసుకోదలచినట్లు కూడా ఇతడు అంకారాకు ప్రయాణమై వెళ్లుకూ అని వున్నాడు.

ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా

అంకారాలోని సుప్రసిద్ధ మసీదులలో ఒకటైన జామియాలో మసీదు ఇతడు నిన్న దర్శించాడు. అంకారా నగరం నుంచి వీరు నేటి సాయంత్రం ఇస్తాంబుల్ నగరానికి వెళ్లుతారని తెలుస్తున్నది. ఇస్తాంబుల్ నగరంలో వీరు మూడురోజులపాటు మకాం వేస్తారు.

టర్కీ - ట్రాన్స్‌జోర్డాన్ స్నేహ ఒడంబడిక

ఇస్తాంబుల్, జనవరి 11: టర్కీ, ట్రాన్స్‌జోర్డానులమధ్య స్నేహ ఒడంబడిక కుదిరింది. నేటిరాత్రి అంకారాలో సంతకాలు చేసుకున్నారు.

లాంచార్ గ్రామానికి మహాత్ముని రాక

ముస్లిం స్త్రీ పురుషుల స్వాగతం

లాంచార్, జనవరి 11: గాంధీజీ ఈ ఉదయం 8-45 గంటలకు లాంచార్ గ్రామం చేరారు. జగత్పూర్ నుంచి ఉదయం 7.45 గంటలకు బయలుదేరి, రెండున్నర మైళ్ళ దూరాన్ని ఒక గంట నేపులో నడిచారు.

లాంచార్ నుంచి మహాత్ముడు 17-వ తేదీన కౌరపరకు బయలుదేరుతాడు. లాంచార్‌కు కౌరపరకు దూరం ఒకటిన్నర మైళ్లు మాత్రమే.

నవఖాలీ జిలా పోలీసు సూపరింటెండెంటు ఎం. ఏ. అబ్దుల్లా గారు ఈ ఉదయమే జగత్పూరుకు వచ్చి, జగత్పూర్‌నుంచి గాంధీజీతోపాటు లాంచార్‌కు వచ్చారు.

నేటి ప్రాతఃకాల ప్రార్థనానంతరం, మహాత్ముడు కొద్దిసేపు గడ్డివాయినాడు. ఐదే, లాంచార్‌కు కాలినడకన బంధనగా ప్రయాణం ప్రారంభించాడు. మహాత్ముని దర్శనార్థం ప్రజలు మార్గ మధ్యంలో అక్కడక్కడ చేరి నిలిచారు. దారిలో ఒకచోట ఒక ముస్లిం, అతనితో సంతానమూ గాంధీజీని దర్శించి కొబ్బరికాయలు బహూకరించారు.

మహాత్ముడు లాంచార్‌లో ప్రవేశించగానే, స్త్రీలు "ఉలుగ్వ" చేసి తమ సంప్రదాయాను సారంగా సన్మానించారు. కొంతమంది చిన్నపిల్లలు గాంధీజీ మెడలో పూలమాలలు వేశారు.

మనోరంజన చౌదరిగారు గాంధీజీకి ఇక్కడ ఆతిథి. ఆతిథి గృహంలో ప్రవేశించడానికి పూర్వం మహాత్ముని ఆ గ్రామంలోని శిథిల నివాసాలకు తీసుకు వెళ్లి చూపించారు.

ఇండియా కార్యదర్శి ఉద్యోగులకు దాదాపు 13 కోట్లరూ. పరిహారం

అఖిలభారత సర్వీసుల భవిష్యత్తు విషయమై పటేల్‌తో హెండర్సన్ సంప్రతింపులు

న్యూఢిల్లీ, జనవరి 11: ఆ. భా. స్వీసుల భవిష్యత్తు విషయమై ఇండియా ప్రభుత్వ హోంశాఖామంత్రి సర్దార్ పటేలుగారికిని, భారతసహాయ కార్యదర్శి అర్థర్ హెండర్సన్‌గారికిని వారము రోజులనుండి జరుగుచున్న సంభాషణలు రాబోవు వారాంతమువరకు జరుగునని అనుకొనుచున్నారు. రాబోవువారాంతమున ఇంగ్లండు వెళ్లి హెండర్సన్‌గారు యేర్పాట్లు చేసికొనియున్నారు. భారతకార్యదర్శి ఆదివుమవున్న స్వీసులను అంతమొందించుటకు ఈ సంభాషణల ఉద్దేశ్యమైయున్నది. ఏ పరిస్థితులపై వారిని అంతమొందించెదరనునదియు సూర్చి హెండర్సన్‌గారు భారత దేశమునందు బ్రిటిషు ప్రభుత్వమును నిర్ణయించుటకు పూర్వమే బ్రిటిషు భారతదేశము లందున్న ఉత్తర ప్రత్యుత్తరములు జరిగియుండెను. పరోక్షముగాను నిర్ధారణ తమ శాఖాత్మక ప్రభుత్వము ఆంగీకరింపదని, అందులకు ఆఫీసు రికార్డులకు ప్రాధాన్యమున్నదనీ, పదవులనాసంబంధములను చిక్కులూ కలుగునని మొదటి బ్రిటిషు ప్రభుత్వమునకు తెలుపబడెను. ఐరప్పటికి ప్రత్యేక సంధర్భములలో పరిహారమొసంగు విషయము ఉత్పన్నమవుతుందని అంగీకరింపబడెను. ప్రస్తుత సంభాషణల రాజీకి త్రోవకలుగునని తెలియుచున్నది ఐరప్పటికి హెండర్సన్‌గారు ఇంగ్లండునకు వెళ్లి ఇండియామంత్రితో చర్చించువరకు నిశ్చయమగు పథకము వెలువడదు.

1947 నంవత్సరంలో కంట్రాక్టులు రద్దగును. ఈ కాంట్రాక్టులు అటు తరువాత అమలులోనుండుట కంగీకరింపరు. ఈ స్వీసులకు చెందిన అధికారుల నుండి వచ్చు సమాధానములను దృష్టిలో నుంచుకొని పరిస్థితులకు సంబంధించినట్లు యేర్పాట్లు చేసికొనుటకు తాత్కాలిక ప్రభుత్వమువారికి రెండు నెలలు వ్యవధి యుండును.

ఇండియామంత్రి సూచనల ననుసరించి భారత ప్రభుత్వమువారు దాదాపు 13 కోట్ల రూపాయల పరిహారము చెల్లింపవలసియుండును. యేయిను ది ఐ. సి. ఎస్. ఆఫీసర్లకు (కేరీలో సగము మంది భారతీయులు) 100 మంది ఇండియన్ పోలీసు ఆఫీసర్లకు (వీరిలో 240 మంది భారతీయులు) పరిహారము చెల్లింపవలసియుండును.

ఆరు మాసాల్లో జమీందారీలు పోతవని మద్రాసుమంత్రి ప్రకటన

పోలవరం, జనవరి 11: శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజాగారు, వ్యవసాయశాఖ మంత్రి గతివారం పోలవరం ప్రాజక్టు సందర్శించుటకు వచ్చినపుడు తాలూకా కాంగ్రెసు సంఘమువారు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రుపన్యసించుచు యిట్లు తెలిపిరి:- ఆరు నెలలు లేక ఏడాదిలో జమీందారీలు తొలగిపోతాయి. భూములన్నీ రయిత్వారీ పద్ధతికి వస్తాయి. అంతవరకు జమీందారీ రయితులు తమ యిబ్బందులు తొలగుటకు ఓర్పువహించాలి. రయితులకు ప్రజలకు ఎక్కువ సౌకర్యాలిచ్చుటకు, మద్యనిషేధనమను పూర్తిచేయుటకు క్రొత్త పన్నులు విధించవలసి వస్తుంది. ఆ భారం పెద్ద ధనికులపైనే పడును. కనుక ప్రజలు యీ చర్యలందు ప్రభుత్వమువారికి తోడ్పడవలెను." బందరకట్టుసీక్కును రయితులకొన్ని విన్నపాలు కలవు తమ ప్రతినిధియగు బాబీకేడుగారిద్వారా ప్రభుత్వమువారికి విన్నవించి తగ్గింపు సాధింపగలమని మంత్రిగారు సలహా చేసినారు.

భారతదేశానికి ఈ అర్ధసంవత్సరానికి 4 లక్షల 10 వేల టన్నులబియ్యం

అంతర్జాతీయ ఆహారసంఘంవారి పంపకం

వాషింగ్టన్, జనవరి 11: అంతర్జాతీయ తాత్కాలిక ఆహారసంఘంవారు ఈ సంవత్సరముయొక్క ప్రథమార్ధభాగంలో భారతదేశానికి 4 లక్షల 10 వేల టన్నుల బియ్యం సప్లయి చేయబడవలెనని నిశ్చయించారు.

13 లక్షల 82 వేలటన్నులు. మిగులు దేశాలలో ఇప్పుడు లభించగల బియ్యం సప్లయి యావత్తూ కొరతదేశాలకనీస అవసరాలకైనా సరిపోదని, అందుబాటులోనున్న బియ్యంపైనయి కొరతదేశాలన్నీ కలసి పోరాడ వలసియున్నదని మూడింట 50 వంతులైనా లేదనీ, ఆహారసంఘంవారు ప్రకటించారు. బర్మా 1947 వ సంవత్సరం ప్రథమార్ధభాగంలో ఏ ఇతర దేశమూ ఎగుమతి చేయనంత బియ్యం ఎగుమతి చేస్తుంది. ఈ ఆరునెలల్లో బర్మా విదేశాలకు మొత్తంమీద 800,000 టన్నులు సప్లయి చేస్తుంది; ఇందులో 386,000 టన్నులు భారతదేశానికి ఎగుమతి చేయబడతై. బర్మా తరువాత సయామ్‌వస్తుంది; సయామ్ వైపునుండి 25000 టన్నుల బియ్యం ఉచితంగా సప్లయిచేయబడేటట్లు కాకుండా ఇంకో 3,75,000 టన్నులు ఇతరదేశాలకు కూడా ఎగుమతి చేయనున్నది. అమెరికా ఎగుమతి చేయవలసిన 1,60,000 టన్నులు కూడా ఫిలిప్పీన్ దీవులకు అభిమతం. ఇండోచైనా సప్లయి చేయవలసిన 1,25,000 టన్నులు పసిఫిక్‌లోనూ, ఆఫ్రికాలోనున్న ఫ్రెంచి ఆధీనప్రాంతాలకు రవాణా చేయబడతై. ఆహారసంఘంవారు సప్లయికావలసిన మొత్తంలో 19,900 టన్నుల బియ్యం మాత్రం యెవ్వరికీ పంపకంచేయకుండా నిలవలో ఉంచారు.

ఆహారసంఘం భారతదేశానికి 4 లక్షల 10 వేల టన్నుల బియ్యం కేటాయించినందున ఇక్కడి భారతీయ అధికార వర్గాలు సంతృప్తిని వెల్లడించినవి. ఆహారసలహాదారైన డా. వి. కే. ఆర్. వి. రావుగారు బియ్యం కమిటీతోనూ, కేంద్రకమిటీతోనూ, ఆహారసంఘంతోనూ జరిపినదీర్ఘ రాయబారాలు ఫలితంగా భారతదేశానికి ఇంతమొత్తం లభించింది. అడిగినంతా ఇవ్వకపోయినప్పటికీ, అనుకున్నదానికంటే ఎక్కువ లభించిందని, ఇక్కడివారు సంతుష్టి చెందుతున్నారు. అదీ గాక కేటాయించబడిన మొత్తంలో అధికభాగం పొందవలసిన్న బర్మాయే సప్లయి చేయవలెనని నిర్ణయించారు. ఇందువల్ల బియ్యం దిగుమతి చేయించుకోడం సర్వవిధాలా సుకరమవడమే కాకుండా, మంజూరు చేసిన మొత్తం సమయానికి సప్లయికాదేమోనన్న భయంకూడా తొలగిపోయింది.

రష్యాతో విరసంగా ప్రవర్తించడంయుద్ధాన్ని తెచ్చిపెట్టడమే

—హెన్రీ వాలెస్

వాషింగుటన్, జనవరి 11: అమెరికా వాణిజ్య శాఖామంత్రిగా పనిచేసి విరమించిన హెన్రీ వాలెస్ గతరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ ఇలా తెలియజేశాడు.

"ప్రపంచంలోని మిగతా దేశాలన్నీ కలసి ఒక్క సోవియెట్ రష్యాపై యుద్ధం చేయవలెనన్నది చర్చిల్ అభిమతంగా కనిపిస్తున్నది. ఈ వాదనను తలుచుకుంటేనే నాకు అపరిమితమైన ఆందోళన కలుగుతున్నది.

కొన్ని ఘర్షణలలో దౌర్జన్య ధోరణిన బ్రిటన్‌గాని, అమెరికాగాని రష్యాపై ఏటంబాంబును ప్రయోగించడం జరుగుతుంది. రష్యాతో బ్రిటన్ అమెరికాలు మోటుగా, విరసంగా ప్రవర్తించడం, దానితో తప్పనిసరిగా యుద్ధం తెచ్చిపెట్టుకోవడమే అవుతుంది పోరెందుకు. చెకోస్లవాకియాపై బుణ సహాయాన్ని నిరాకరించడం ఆ దేశాలను పూర్తిగా రష్యా ఆధిపత్యంకిందికి పోయేటట్లు చేయడమే తద్వారా మరొక యుద్ధావకాశానికి దోహదం చేసినట్లవుతుంది"

శ్రీమతి సలాంకన్య నిరశనవ్రతం

పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్లు గాంధిజీకి వార్త

జగత్పూర్ (నవఖాలీ), జనవరి 10: గాంధిజీ ఆశ్రమవాసి శ్రీమతి ఆంటోనీ సలాంకన్య ఇప్పటికి 15 రోజులనుంచీ నిరశనవ్రతం సాగిస్తున్నది. నేటితో 15-వ రోజు పూర్తియింది. ఈమె పరిస్థితి ఆందోళనకరంగా పరిణమించినట్లు ఇక్కడ గాంధిజీ కుటీరానికివచ్చిన వర్తమానాలవల్ల తెలుస్తున్నది.

ఈమె నిరాహారవ్రతం సాగిస్తున్నది శిరోంధీ గ్రామంలో. ఈ మెను గురించి గాంధిజీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే వున్నాడు. మహాత్ముడు తన శాంతియాత్రలో శిరోంధీ గ్రామానికి జనవరి 20-వ తేదీకిగాని చేరడు.

భారతప్రభుత్వ రాజకీయశాఖ త్వరలో రద్దుకావచ్చును

న్యూఢిల్లీ, జనవరి 11: భారతదేశ రాజకీయశాఖ త్వరలో రద్దుచేయబడవచ్చునని, రాజకీయశాఖ రద్దుచేయబడిన తరువాత పరిహద్దు రాష్ట్రాలలోనూ పరిహద్దు కొండజాతి ప్రాంతాలలోనూ, బెలూచిస్తాన్‌లోనూ ఆయా పనులను ఏవిధంగా భర్తీ చేయవలెనన్న విషయమై, గడచిన రెండు రోజులుగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, పరిహద్దురాష్ట్ర గవర్నరు సర్ జీలాఫ్ ఖాన్, ప్రధాని డా॥ ఖాన్ సాహెబ్, రాజప్రతినిధి ఏజెంటు జనరల్ లెఫ్టినెంట్ కర్నల్ సర్ జాన్‌ఫ్రేయర్, విదేశాంగ వ్యవహారశాఖలకు చెందిన అధికారులు కలసి చర్చలు జరిపారన్నీ, నేడు ప్రకటించబడింది. సర్ జీలాఫ్‌ఖాన్, డా॥ ఖాన్ సాహెబ్‌గారలు పెషావర్‌కు ఇవాళ బయలుదేరుతారని అనుకుంటున్నారు.

రాజీగంజి లీగ్ నాయకుడికి మరణ శిక్ష

మతకల్లోలంలో ఒక కుట్రపాడినిహత్యచేసిననేరం

బర్ద్వాన్, జనవరి 11: రాణీగంజిముస్లిం లీగు అధ్యక్షుడు, ఆ పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడు అయిన సుహ్రావర్దీ గారిపై బర్ద్వాన్ జిల్లా సెషన్సుజడ్జి పైదన్ కోర్టు సాక్ష్యాధారములు కేసును విడుదలచేసి, దోషిగా తీర్పునిచ్చి, మరణశిక్ష విధించాడు. జడ్జి తన తీర్పు మద్దాయి [illegible] 1946, ఆగస్టు 19-వ తేదీన [illegible] జరిగిన మతకల్లోలంలో మద్దాయి హత్యచేశాడన్నది కేసు.

లోటస్ బిస్కట్ కంపెనీవారి సంక్రాంతి కానుక
నవీనపద్ధతులతో ఆధునికయంత్రములపై తయారైన
లోటస్ బిస్కట్లు
శ్రేష్ఠమైనవి. అతిచౌకరమైనవి. ధరల వివరములకు నేడే వ్రాయండి.
ది లోటస్ బిస్కట్ కంపెనీ,
పోస్టు బాక్సు నెం 10, బెజవాడ.

త్వరపడుడు! ఇప్పుడే వెలువడినది. త్వరపడుడు!!
శ్రీమద్భగవద్గీత (తెలుగు)
(వ్యాఖ్యాత: శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు)
చతుర్థ ముద్రణము: వెల రూ. 4-0-0
(పోస్టేజి ప్రత్యేకము)
సంస్కృతమూలము. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకాతాత్పర్యవిశేషార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది. ఖర్దు పైనది.
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
7, తంబు శెట్టి వీధి — జి. టి. మదరాసు.

కావలెను

క్రిమి సంహారిలో రాజగు ఆటం బ్రాండు సుపర్. డి. డి. టి. (డి. డి. టి. + పిరిత్రియం + లిలేక్ లలో యిదుడిపి) కి రాజధానిలో ప్రతి టౌనుకు మంచి డిస్ట్రిబ్యూటర్లు కావలెను. ఆకర్షణీయమైన వరతులు: రాజధాని యేజంట్లు,
శ్రీవేంకటేశ్వర జనరల్ యేజన్సీస్,
తిరుపతి, (యం. యస్. యం)

WANTED
FOUNTAIN PENS
Foreign Make, Easily Saleable.
Stockist - Agents wanted on Commission.
Write to: M. Bhattacharyya,
7B, Golok Datta Lane, Calcutta-1

స్వీపు టిక్కెట్లు

1. బిగ్ హాస్పిటల్స్ గ్రాండ్ నేషనల్ డ్రా 10-3-47 15-2-47 వరకు టి 1 కు రు 7-8-0.
2. గ్రాండ్ డర్బీవారి డ్రా 12-2-47. 4-2-47 వరకు టి 1-కి రు 2-4-0.
3. లండన్ డర్బీవారి డ్రా 15-2-47. 8-2-47 వరకు టి 1-కి రు 1-4-0. టి 12 కిరు 12-4-0. 12 టిక్కెట్లుకొన్నవారికి 2 గాని లేక 1 ప్రైజవచ్చును.
N. B. :—M. O. పంపితే టిక్కెట్లు పంపెదము.
G. N. MURTHY,
Agent, Penugonda W. G. Dt.

1947 క్యాలెండరు
వివిధరకాలలో జాతీయనాయకులు సినిమాతారల ఫోటోతో రంగురంగుల 1947 క్యాలెండర్లను మేము సప్లయిచేయుదుము. ఒక రకము పర్ డజను ఫ్రీగా సాంపిల్ పెట్టెరు 3/8/-డబ్బుముందుగా పంపితే పోస్టేజి ఉచితము.
DEWAN BROTHERS
P. O. Box. No. 1192, BOMBAY.

ఆల్ ఇండియా ఖాదీ అండ్ స్వదేశి ఎగ్జిబిషన్
కాంగ్రెస్ గ్రౌండ్సు – తేనాంపేట
ఉ. 11 నుండి రాత్రి 9 గం. ల వరకు
13-1-47 స్పెషల్ పొంగల్
కాలక్షేపములు
సా. 6. గం. లకు
గోపీనాథ్ – పార్టీ – నాట్యము
టిక్కెటు రు. 1/-
(కుర్చీలకు రిజర్వేషన్ అదనముగా రు 1/-)
ఈ ప్రత్యేక నాట్యమునకు కాంప్లిమెంటరీ పాస్సులు నిలిపివేయబడినవి.
బొమ్మలాటం– హరిశ్చంద్ర మయూన కండం (ఉచితం)
ఖాదీ, ప్రదర్శనం, చిత్రపటములు మొదలైనవి.
గ్రౌండ్సుకు ప్రవేశము అ. 4/-
లౌడ్ స్పీకర్ యేర్పాట్లు యాపత్తు గ్రీ రేడియో కంపెనీవారివే చేయబడినవి.

సోలిన్ పక్షవాతము
కీళ్లనొప్పులుమున్నగువానికి ప్రసిద్ధిజెందిన
పుత్తూరు మూలికాతైలము
2 ఔన్సులు రు 1-8-0.
ఏజెంట్లు :
1. C. V. రంగారావుగారు,
సంతపేట, నెల్లూరు.
2. స్మిత్ స్టాకింగు కంపెని,
ఎస్ప్లనేడ్, మద్రాసు.

నీవు మెక్లిన్స్‌తో ఈరోజు పళ్లు తోమినావా?


అవును, అది నాకు అనుకూలమైనది
మెక్లిన్స్
వెరాక్సైడ్
టూత్ పేస్టు
అందరు కెమిస్టులవద్ద, అన్నిస్టోర్లలో అమ్మబడును

కుంభ బొల్లి
వర్గెలా మేహమచ్చలు, మెగ, నవాళు వ్యాపించు వ్యాధులకు చికిత్స: ప్రాచీనలగు చికిత్సకులు, బి. వి. రెడ్డి, భాస్కరయిటరు, బి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డ్) తాపాలపురం. తూర్పు గోదావరి జిల్లా.

పోలీసు కాల్పులలో చనిపోయినవారికి పరిహారం

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వనిశ్చయం

ఢిల్లీ, జనవరి 11: సంయుక్తరాష్ట్రాల శాసనసభా శిక్షాలపు సమావేశము ఈ రోజున ఆరంభమయింది. పురుషోత్తమదాస్ టాండన్ అధ్యక్షత వహించినాడు. పనకొండు అడ్జర్నమెంటు తీర్మానాలు ప్రతిపాదించినారు. అందులో తొమ్మిది తీర్మానాలు ముస్లిములీగ పార్టివారు ప్రతిపాదించినారు. యు. పి. ప్రభుత్వమువారు ముసల్మానుల సమయములో భేదభావము లతో ప్రవరించినారనీ, కాన్పూరులో జనవరి 6-జేసిన నిరాయుధులైన కార్మికులమీద తుపాకులు కాల్పించినారనీ ముస్లిములీగు పార్టీవారి తీర్మానాలలో ఆక్షేపించినారు. ప్రశ్నోత్తరసమయములో పండిత విజయలక్ష్మి హిందూముస్లిము అనే భేదభావము ప్రభుత్వమువారికి లేదని చెప్పింది. ప్రశ్నలకు రాఫీ అహమ్మద్ కిద్వాయి సమాధానము చెపుతూ ఫతేఘర్ సెంట్రల్ జైలులో ఖైదీలను లాఠీలతో కొట్టినందుకు అధికారివిచారణ జరిగిందనీన్నీ, అధికారులు లేక్షదము చేసినట్లు తాను అభిప్రాయపడుకున్నట్లున్నూ చెప్పినాడు.

కాన్పూరు తరకాలము అయిపోయిన తరువాతి పరిణామాలు గోవిందవల్లభపంతు ప్రసంగిస్తూ కిరికాయుడు పండిత మదనమోహన మాలవీయను గురించి హృదయాలు ద్రవించేట్లుగా మాట్లాడినాడు. అధ్యక్షుడు పురుషోత్తమదాస్ టాండన్ పండిత విజయలక్ష్మి అమెరికాలో ఇక్కట్టెట్టిన వ్యవహారాన్ని గురించి ప్రశంసించినాడు.

కాన్పూరు కాల్పుల సమయములో రాజారామశాస్త్రి ప్రతిపాదించిన అడ్జర్నమెంటు తీర్మానము ముస్లిములీగు పార్టివారు ప్రతిపాదించిన తీర్మానము ఒకేమాదిరిగా ఉందనిన్నీ ఈ కాల్పులసమయములో చనిపోయినవారికి పరిహారమూ ఇవ్వవలెనుమనీ ప్రభుత్వమువారు నిశ్చయించినారనీ ఈ సందర్భములో కాన్పూరు జిల్లామేజస్ట్రీటును విచారించవలసిందిగా ప్రభుత్వమువారు తెలియజేసినారనీ అయితే జిల్లామేజస్ట్రీటు విచారణ రిపోర్టు యింకా ప్రభుత్వమువారికి అందలేదనిన్నీ అధ్యక్షుడు చెప్పినాడు. అర్డర్నమెంటు తీర్మానము చర్చించడానికి సాయంత్రము నాల్గు గంటలకు నిర్ణయించినాడు.

కాన్పూర్ కాల్పుల సమయములో కాంగ్రెసు సోషలిస్టు కార్మిక నాయకుడు రామారావు శాస్త్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని గురించిన చర్చ సందర్భములో కార్మిక శాఖామంత్రి సంపూర్ణానంద ఈవిధముగా సమాధానము చెప్పినాడు. "కార్మికుల స్థితిగతులను విచారించేటందుకు ఒక విచారణ సంఘాన్ని నెలకొల్పడము అయింది. కార్మికుల వేతనాల విషయమున్నూ త్వరలోనే నిర్ణయించడమున్నూ అవుతుంది. పంచదార మిల్లులలో కార్మికుల నిర్బంధకులను చక్కచేయడానికి చర్యలు తీసుకోడమున్నూ జరుగుతుంది. కాన్పూరు కాల్పుల సందర్భములో స్థానిక కాంగ్రెసు కార్మిక నాయకులు ఏవిధమైన సాయమున్నూ చేయలేకపోయినారు. పత్రికలు అలబిలిప్పిపోయినవి. కార్మికుల కోర్కెలను మన్నించలేని ధనాఢ్యులమీద ఆధారపడడానికిన్నీ వీలులేదు. నేను స్వయముగా కాన్పూరువెళ్లి చూచినాను. కార్మికులు ధ్వంసము చేసిన మిల్లులనుచూచినాను. ఊరేగింపుమీద తుపాకులు ప్రేల్చిన సందర్భములో ఊరేగింపుతో కార్మిక నాయకులు ఎవరున్నూ లేరు. ఆ కార్మికుల ఊరేగింపు తిలకుహాలులో సభ చేయడముకోసము బయలుదేరిందని ఒక కొంతమందిన్నీ నేనూ పోలీసు ప్లీడరును ధ్వంసముచేయడానికి ఊరేగింపు సాగించినారని ఒక కొంతమందిన్నీ అంటున్నారు. ఇందులో ఏది యథార్థమో ప్రభుత్వమువారికి తెలియదు. ఈ విషయమయి జిల్లామేజస్ట్రీటు విచారణ చేస్తున్నాడు. ఆ విచారణే కాకుండా కాన్పూరు కాంగ్రెసు కమిటీవారున్నూ అధికార విచారణతో పోటీగా విచారిస్తున్నారు. ఉభయులు రిపోర్టులు వచ్చేటంతవరకున్నూ ఈవిషయములో ఏమీచేయడానికి సాధ్యము అయే విషయము కాదు. ఆయా వివరాలు అన్నీ తెలిసిన తరువాత అవసరము అయిన చర్యలు ప్రభుత్వమువారు అమలుజరుస్తారు.

ఈ చర్చతో ఈరోజు సమావేశము పూర్తిఅయింది. తిరిగి శాసనసభ సోమవారమునాడు ఆరంభము అవుతుంది.

పంజాబులో పత్తిగింజల ధర కంట్రోలు రద్దు

లాహోరు, జనవరి 11: పత్తిగింజల ధరకు, పత్తిగింజల నూనె ధరకు పంజాబు ప్రభుత్వం నేటినుంచీ కంట్రోల్ రద్దు చేసింది.

'కర్నాటక సంప్రదాయమనేది వాస్తవానికి ఆంధ్ర సంప్రదాయమే'

'జాతీయ భావాలు, స్వాతంత్ర్య అభిలాష సంగీతంలో వ్యక్తంకావాలి'

రాజమండ్రి ఆంధ్రగానకళాపరిషత్తు వార్షికోత్సవసభలో భావరాజు కృష్ణరావు, రాజమన్నారుగార్ల ప్రసంగాలు

రాజమండ్రి, జనవరి 12: నేడు ఆంధ్ర గానకళాపరిషత్తు వార్షికోత్సవానికి అధ్యక్షత వహించవలసిన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారుగారు కారణాంతరాలవల్ల రాలేకపోయారు. వారి అధ్యక్షోపన్యాసం మాత్రం సభలో చదవబడింది.

మొదట సభాసదులకు స్వాగతమిస్తూ శ్రీ భావరాజు వెంకటకృష్ణారావుగారు ఇల్లా ఉపన్యసించారు:

ఆంధ్రదేశమున కంతకును రాజమహేంద్రవరము నాయకమణి వంటిది. ఇచ్చట ఆంధ్ర విశ్వకళాపరిషత్తు నెలకొనియుండకపోవచ్చును. మరి యొక రీతిగానీ నగరము కేంద్రస్థానము కాకపోవచ్చును కాని కరడుకట్టిన ఆంధ్ర సంస్కృతికి రాజమహేంద్రవరము కేంద్రస్థానము. ప్రథమాంధ్రశాసనమై వెలసిన నన్నయభట్టారకుని ఆంధ్రమహాభారతమును రాజరాజనరేంద్రుని కొలువున రాజమహేంద్ర వరమునకు పెట్టని సొమ్ములు అనియు, వేగిదేశ బుధకుల రాజమహేంద్రవరము నాయకమణి యనియు, నన్నయయే వచించియున్నాడు. ఆంధ్రవలికి మోదము కలుగునట్లుగా రచింపబడిన ఆంధ్ర భారతము ఆంధ్రజాతి విశిష్టతకు నిదర్శనమై వెలయుచున్నది ఆంధ్ర నాగరికతకు మూలకారణమై నిలచియున్నది. ఆంధ్ర భాషకు అమూల్యాలంకారమై విలసిల్లుచున్నది. ఆనాటి దేశభాషలలో ఆంధ్ర భారతమువంటి యుత్తమకావ్యము వెలువడలేదు. భారతసారమును గ్రోలగల్గిన ఆంధ్ర జాతి యొక్క భాగ్యవశమున రాజరాజనరేంద్రుని ఆనతి చొప్పున ఆంధ్రమున నన్నయభట్టు వేయేండ్లనాడు మహాభారతమును రచించెను. ఆ మహాకావ్యము పెట్టిదో గాని, నేటికి నించుమించు వేయేండ్లుగా రాజమహేంద్రవరము సమస్తాంధ్ర సంస్కృతికిని ఆశ్రయమై తన కాంతిరేఖలను అన్నిదిశలందును వ్యాపింపజేయుచున్నది. మా నగరమును ఒరసికొనుచు ప్రవహించు గంగమ్మ (గోదావరి మహానది) కూడా ఆంధ్ర సాహిత్యమునకును ఆంధ్ర భాషాభివృద్ధికిని, ఆంధ్రసంస్కృతికిని మూలకందమై రెండువేల యేండ్లనుండి జీవాధారమై యున్నది. ప్రాకృత భాషలో ఆనాటికివులు రచియించిన మనోహర గాథలను (పద్యములను) ఏడు నూర్లను సేకరించి సంపాదించిన హాలచక్రవర్తి ఆంధ్రజాతీయుడే. శాతవాహన వంశజుడు. ఆ చక్రవర్తి రాజధాని యీ గోదావరి యొడ్డుననే యుండెను. దానిపేరు ప్రతిష్ఠానగరము. నేడు దీనిని పైఠాన్ అని పిలుచుచున్నారు. గోదావరి యొడ్డున రెండువేల యేండ్లనాడు గాథాసప్తశతి యు వెలసెను. గోదావరిమహానది భాగ్యమేనని చెప్పగలను. ఇట్టి పుణ్య ప్రవంతి దక్షిణగంగ ప్రవహించు రాజమహేంద్రవర భాగ్యమేమని చెప్పవచ్చును. అట్టి ఈ రాజమహేంద్రవరనగరము ఈ నాడు శ్రీ త్యాగరాజస్వామియొక్క శతవార్షికోత్సవ వర్ధంతి జరుపుట గొప్ప విశేషము కాదు.

రాజరాజనరేంద్రునికి నూరేండ్లకు పూర్వము పాలించిన మొదటి చాళుక్యభీముడు నానాదేశాగతులైన నటనట గాయకులకు ఆంధ్రరాజధానియందు ఆంధ్ర భూమియందు శాశ్వతమయిన ఆశ్రయమిచ్చి పోషించెను. చాళుక్యభీముడు తన్నక్రియాంగన చల్లవ్వను సమస్త గాంధార విద్యాపీఠిని యని ప్రస్తుతించెను. అటుపిమ్మట రాజరాజనరేంద్రుని శాలమునకు తరువాత రెడ్డి వైభవము నాడుకూడ రాజమహేంద్రవరము విద్యాస్థానమై అలరారెను. శ్రీనాథభట్టనుకవి, వీరారెడ్డి వేమారెడు, కాటయవేమారెడు. రాజమహేంద్ర పట్టణమున కంకోరములై వర్ధిల్లినవారు వారెల్లరు కవులు, రసప్రియులు, సంగీతజ్ఞులు. ఒకనాడు భరత సంగీతములకు పుట్టినిల యిన ఆంధ్రదేశము నేడు తన తొట్టిటి గౌరవమును విఖ్యాతిని మాత్రము తలచుకొని తృప్తిపడవలసి వచ్చినది. రాజమహేంద్రవరపుర వైభవము అడుగంటిన వెనుక ఆంధ్రసంస్కృతి ఓరుగంటియందు నెలకొనెను. కాకతీయ సామ్రాజ్యము అంతరించిన తరువాత అది కొంతకాలము కొండవీటిని మరల కొంతకాలము రాజమహేంద్రవరమును ఆశ్రయించెను. ఈ రెండు రెడ్డిరాజ్యములను నశించిన పిదప ఆంధ్రసాహిత్య సంగీతములు తుంగభద్రానదీ తీరమున దాటి విజయనగరమునందు తల దాచుకొనెను. తరువాత నన్నయ, సాహితీ వసంతభూపాలనివంటి సంగీతజ్ఞులు, భరత శాస్త్రవేత్తలు, లక్షణవంతి గాంధర్వ విద్యావివేకినులు. ఆంధ్రభూమిని జనియించలేదు. ఆంధ్రుల భాగ్యవైభవములు సంస్కృతి కొంతకాలము తుంగభద్రా తటమున విజయనగరమందు ప్రఖ్యాతికి వచ్చెను, తెనుగువారి సంగీత భరతశాస్త్ర పటిమ. సాళువ, తుళువ, అరవీటి రాజవంశముల ప్రాపునవెల్గెను. రాళ్ళపాళకవారి సంగీతము జగద్విఖ్యాతము వారి సంప్రదాయము ఎట్లుండెనో తెలిసికొనుటకు సాధ్యముగాకున్నది. ఇంచుమించుగా ఆకాలమునందే భద్రాద్రి రామదాసుని ప్రఖ్యాతి చెందిన కంచర్ల గోపన్న, తూము లక్ష్మీనరశింహదాసులు గోదావరీ తీరమున ప్రభవించి. రామదాసుగారి యశస్సు కాపేటి యొడ్డున జనించిన త్యాగయ్యగారికి అచ్చెరువు కలిగించెను.

విజయనగరసామ్రాజ్యమునూడ శిథిలమై పోయినపుడు ఆంధ్రుల సంగీత భరత శాస్త్రములు తంజావూరి ఆంధ్ర నాయకరాజుల నాశ్రయించెను. తంజావూరి నాయకులలో నుత్తముడు రఘునాథనాయకుడు. అతడు వాగ్గేయకారుడు. అతని పోషణక్రింద సంగీత సంప్రదాయమునకు ఒక విలక్షణమైన మర్యాద ఏర్పడియెను. అతని తరువాత నూటఏబది యేండ్లకు పన్నత్యాగరాజు జన్మించెను. అతని సుకవు కొంకి వెంకటరమణయ్య. తెనుగు దక్షిణమునకు లోయినను సంగీత భరత శాస్త్రములను విడువలేదని చాటుటకు ఈరెండు పేరే చాలును. త్యాగరాజు విశిష్టమైన సంగీత సంప్రదాయమును స్థాపించి రాగము రసము రాశిము ఈ మూడిటిని మేళవించి కీర్తనలను రచించి రామదాసువలె సంగీతము మోక్షసాధనమని మార్గము చూపెను. తరువాత సంగీతమునందు అతనినిమించిన మేధావులు జనింపలేదు. సంగీతమునకు అతడు మేరుశిఖరమువంటివాడు. ఆంధ్రుడై బుట్టి కృతులు రచించి అతి మధురముగ పాడి మోక్షమును సంపాదించిన త్యాగరాజు సంగీతము వాస్వాధీనము ఎల్లవారికు చిరస్మరణీయుడు: పూజ్యుడు: అతని కీర్తి మనకు సర్వదా స్మరింపజెల్లును.

చారిత్రకదృష్టితో గడచిన పది శతాబ్దములను పరికించి చూచినయెడల పల్లవ రాజులచే వ్యాప్తిలోనికి గొనిరాబడిన సంగీత విద్యా సంప్రదాయము విజయనగర చక్రవర్తుల కొలువున ఆంధ్ర సంప్రదాయముతో సమ్మేళనమొంది కర్ణాట సంప్రదాయమను పేరుతో ఆంధ్ర, తమిళ, దక్షిణ కర్ణాట భూములందు విస్తరించియున్నది. నిజమునకు కర్ణాట సంప్రదాయమను పేరు పరియైనదికాదు. విజయనగర చక్రవర్తులు తాము కర్ణాట క్షితి పాలకులమని చెప్పకొనుటచేత వారి యాదరణ ఛాయలక్రింద వర్ధిల్లిన సంగీత సంప్రదాయమునకు కర్ణాట సంప్రదాయమని పేరు కల్గెను. నిజమునకు కర్ణాట సంప్రదాయ సంగీతమునకు పోషణకర్తలై వెలసినవారు సాళువ తుళువ ఆరవీటి వంశజులైన ఆంధ్ర రాజులు. వారు పోషించిన సంగీతము ఆంధ్రులది. కృష్ణా గోదావరీనదీ మధ్యస్థమైన ఆంధ్రదేశమున ప్రభవించి వర్ధిల్లినది, కావున నేడు కర్ణాటక సంప్రదాయమని వ్యవహరింపబడుచున్న సంప్రదాయము నిక్కముగా ఆంధ్ర సంప్రదాయము.

అట్టి ఆంధ్రసంప్రదాయమునే త్యాగరాజు ఉద్ధరించినాడు. నూత్నములయిన మెరుగులు కూర్చినాడు. ఆంధ్రి, తమిళ ప్రపంచములను తాను కూర్చిన నూతనాలంకారాంశోభితమైన సంగీతముతో ఆనందాబ్ధియందు నోలలాడించినాడు. అట్టిమహనీయుని కీర్తి స్మరింపజెల్లదేమనకు?

దక్షిణమున కావేరియొడ్డున, తమిళుడు మధ్య జనించి, జీవయాత్ర గడిపి, పరమపదించిన త్యాగరాజు సర్వాత్మనా ఆంధ్రుడు. అతని మాతృభాష యాంధ్రము. అతడు శ్రీరామునిపై భక్తికలిగి ఆంధ్రభాషయందే కీర్తనలరచించి పాడి ముక్తిజాలగొన్నవాడు ఇట్టి త్యాగరాజు యొక్క నిర్యాణ వర్ధంతిని జరుపుటలో రెండు విశేషములున్నవి. ఆంధ్ర మొదటిది ప్రధానమైనది-అతడు గానముచేసిన సంగీతము నూత్న మర్యాద నొందిన ఆంధ్ర సంగీత సంప్రదాయము అని లోకమునకు వెల్లడిచేయుట. రెండవది–మొదట ఆంధ్ర దేశమున గోదావరీయొడ్డున వెలసిన ఆంధ్ర సంగీత సంప్రదాయము దేశ దేశములందు వ్యాపించి నూతనశోభలను బడసి తుదకు కావేటియొడ్డున అమర యశస్సును పడపాడించినది. దానిని ఆ ప్రదేశమైన మనము మరల ఆంధ్రభూమికి గొనివచ్చి త్యాగరాజు నారాధించి, ఆంధ్రభూమిని, గోదావరీ తీరమున పాదుకొల్పుట. ఇంచుమించుగా అయిదు నూరేండ్లుగా చారిత్రక దృష్టితో చూచినప్పుడు అగచాట్లుపడి, ఆయా ప్రాంతములకు పోయి తలదాచుకొని వర్ధిల్లిన తెలుగువారి సంగీతమును మరల తెలుగుభూమికి తెచ్చుకొనదలచిన మనకెవ్వరు సాయపడరు? త్యాగరాజ శతవార్షికవర్ధంతి జరుపుటకిదియే ప్రథానాశయము.

ఈ మహాసందర్భమునకు విచ్చేసిన మహామహులకు గాయకశిఖామణులకు, సంగీత శాస్త్రజ్ఞులకు, అభిమానులకు, పోషకులకు మా స్వాగతము. మా అభిలాష, మా ప్రయత్నము, మా కార్యక్రమము నిర్విఘ్నముగా సాగునట్లు మీరు తోడ్పడుదురుగాక.

సభ కధ్యక్షత వహించిన శ్రీ రాజమన్నార్ గారిలా ప్రసంగించారు:

మహాజనులారా, నేడు ఆంధ్ర గానకళాపరిషత్తు తృతీయ వార్షికోత్సవానికిని, తత్సందర్భంలో ఏర్పాటుచేసిన విద్వత్సభకును అధ్యక్షత వహించమని నన్ను ఆదరంతో ఆహ్వానించి ఇంతగా గౌరవించినందుకు గౌతమీ విద్యాపీఠం వారికిన్నీ, పరిషత్ కార్యవిర్వాహక వర్గం వారికిన్నీ ఎంతో కృతజ్ఞుణ్ణి. ఇటువంటి ఉదాత్తమైన పదవికి నేను ఏయోగ్యుడనూ అర్హుణ్ణికానని నిస్సందేహంగా నాకు తెలుసును. తెచ్చుకోలు వినయంతో చెప్పడంలేదు. ఎందుకంటే నిజంగా నేను సంగీతశాస్త్ర పారంగతుణ్ణికాను, సరిగదా సామాన్యంగాకూడా సంగీతవిద్య అభ్యసించినవాణ్ణికాను. ఉన్నదల్లా సంగీతం అంటే అభిరుచి, గౌరవం. అవిమాత్రం సరిపోవని ఎరుగుదును. కనుక, విద్వాంసులు, గాన విద్యా నిష్ణాతులు, శాస్త్రజ్ఞులు, రసికాగ్రేసరులు, సహృదయులు ఇందరితోనిండి, రాజిలుతూవుండే ఈ సభకు నమ్రతతో నమస్కారం చేస్తున్నాను, నా సాహసాన్ని క్షమించి, నా లోపాల్ని మన్నించమని వేడుకొంటూ...

నాకు అమిత సంతోషదాయకమైన నటువంటి ఒక స్వంత విషయం మాత్రం చెప్పడానికి కుతూహల పడుతున్నాను. నేను పుట్టింది ఈ రాజమహేంద్రవరంలోనే. ఈ మహాపట్టణంలోనే నాకు ఇంత గౌరవం ప్రాప్తించడం నాకు గర్వకారణం కాదా!

సంగీతం మహాసముద్రం. దూరంగా నిలబడి 'అదిగో చూడండి' అని చెప్పడానికికూడా నాకు శక్తిలేదు. సమగ్రంగా సంగీతశాస్త్రజ్ఞానం సంపాదించడానికి ఒక సామాన్యుడి జీవితం చాలదు. ఇటీవల నేను 'పండితుల సన్నిధినించుక బోధపరిచాలి' తెలుసుకొన్న దేమంటే–నాకు తెలియుంది ఇంత ఉన్నదని, ఈ జన్మలో పూర్తిగా తెలుసుకోలేనని. అయినా తప్పనిసరిగా నాలుగు ముక్కలు నేడు చెప్పితీ స్థానబలిమి మాత్రాన అని ఊహించుకోగలం.

మనదేశంలో సంగీతానికి ఇచ్చిన ఉన్నతస్థానం ఇతర ఏ దేశంలో ఇవ్వలేదు. పురాతన గ్రీసుదేశంలో చాలా ముఖ్యస్థానమే ఇచ్చారుగాని అది విద్యా విధానంలోనే. మనవారు అంటే పూర్వులు సంగీతం కేవలం వినోదార్థంగా ఏర్పడిన కళగా గణించలేదు.

"ధర్మార్థ కామమోక్షాణామిదమేకైక సాధనం"

అని సంగీతరత్నాకరంలో వాక్యం. ఆ భావమే విపులంగా ఉంది ఈ క్రింది శ్లోకంలో.

త్రివర్గఫలదాస్సర్వే
దానయజ్ఞ జపాదయః
ఏకం సంగీత విజ్ఞానం
చతుర్వర్గ ఫలప్రదం.

సంగీతం ఒక యోగంగా వర్ణించారు. భక్తి యెంత మోక్షోపాయమో సంగీతం కూడా అట్టిదే అని నిర్వచించారు.

నామం వసామి వైకుంఠే
నయోగి హృదయే రవౌ
మద్భక్తా యత్రగాయంతే
తత్ర తిష్ఠామి నారద.

అని భగవాన్ వాక్యంగా చెప్పారు.

త్యాగయ్యగారి కీర్తనలు ఇటువంటి భావాలతో నిండి ఉంటవి:

"సంగీతజ్ఞానము, భక్తి వినా సన్మార్గము
గలదే మనసా —త్యాగరాజ
"సంగీత శాస్త్రజ్ఞానము సారూప్య సౌఖ్యదమే మనసా —ముత్తారి
"మోక్షము గలదా, భువిలో
జీవన్ముక్తులు గానివారలకు
సాక్షాత్కార నీ పదభక్తి
సంగీతజ్ఞాన విహీనులకు" —సారమతి
"స్వర రాగసుధా రసయుత భక్తి
స్వర్గాపవర్గములా, ఓమనసా"
—శంకరాభరణం

ఇలాటి వి కెన్నో!

నాకు తెలిసినంతవరకు ఇంకెవ్వరూ సంగీతాన్ని తమకృతుల్లో ఇంతగా ప్రశంసింపలేదు. ఇష్టదైవములకీర్తిస్తూ భజిస్తూ, వేడుకొంటూ, పూజిస్తూ గీతాలు, కీర్తనలు చేశారేగానీ సంగీతంయొక్క మహత్తరమైన ప్రభావాన్ని ఈ విధంగా ఎవ్వరూ వర్ణించలేదు.

అనుకృతిగా మనకు సంక్రమించిన కర్ణాటక సంగీత సాంప్రదాయం దాక్షిణాత్యులైన అందరికీ, అంటే ఆంధ్రులకు అరవలకు, కన్నడులకు, కేరళ దేశీయులకు అందరికీ చెందిన ఆస్తి. ఒక సమష్టికుటుంబానికి చెందిన పితార్జిత స్వామ్యం. శంకరాభరణం తెలుగు రాగమునూ, ఖరహరప్రియ కన్నడరాగమును, నీలాంబరి అరవ రాగమునా? రాగభేదాలు, లక్షణాలు, అరోహణావరోహణ క్రమాలు, మూర్ఛనలు, గమకాలు, స్వరప్రస్తారాలు ఇత్యాదులన్నీ అందరికీ సమానమైన సంగీత ధనము.

అంతేగాదు, మహనీయులైన వాగ్గేయకారుల కృతులన్నీకూడా ఇట్టివే. అవి ఏ భాషలోనివైనా, దీక్షితులు సంస్కృతంలో, త్యాగయ్య తెలుగులో, పురందరదాసు కన్నడంలో అరుణాచల కవి అరవంలో పాడిన పట్టికీ అన్నీ కర్ణాటక సాంప్రదాయానికి చేరినవే. వృథా సంఘర్షణలు, భేదాలు పెంచుకోవడల అవి చేకూరు చేష్టలు.

అయినా, ఆంధ్రులైన మనకుప్రత్యేక బాధ్యతలు కొన్ని ఉన్నవి. ఆ విధంగానే అరవలకు, ఇతరులకున్నూ. ఎందుచేతనంటే త్యాగయ్య మొదలైనవారు గాయకులు మాత్రమే గాక కవులు కూడాను. వారి కృతుల్లో సంగీతం సాహిత్యం సమ్మిళితంగా ఉంటుంది. శబ్దరూపమైన సాహిత్యాన్ని 'మాతు' అని, స్వరరూపమైన వర్ణమెట్టును 'ధాతు' అని అంటారు. ఈ రెంటినీ చేసేవారు "వాగ్గేయకారులు"

వాఙ్మాధురుర్యస్య తేగేయం
ధాతురిత్యభిధీయతే,
వాచం గేయాంచ కురుతే
య స్సవాగ్గేయకారకః.

ఆంధ్రసాహిత్యం, ఆంధ్ర విజ్ఞానం, నశించకుండా ఉండవలెనంటే ఆంధ్ర సంగీత వాఙ్మయాన్ని కాపాడడం మన మొదటి బాధ్యత. సుప్రసిద్ధ వాగ్గేయకారుల కృతులు మొన్న మొన్నటివరకు గురుశిష్యపారంపర్యంగా జీవిస్తూ ఉన్నవి ఇటీవల త్యాగయ్యగారి కృతులు కొన్ని క్షేత్రయ్యగారి పదాలుకొన్ని అప్పుడడినా, తృప్తికరంగా లేవు. సమగ్రంగా ఆసలేలేవు భక్తిరస పూరితాలైన కీర్తనలు చేసిన వారిలో త్యాగయ్య, శృంగారాత్మకంగా పదాలు వ్రాసినవారిలో క్షేత్రయ్య అగ్రగణ్యులు, నిస్సందేహంగా. కనుక వారికృతులు కాపాడడం మన ప్రథమ కర్తవ్యం.

ఆంధ్ర వాగ్గేయకారులు వీరిద్దరేకాదు. వీరి తరవాత తరగతివారైనా వారిని అలక్ష్యంగా వదిలిపెట్టడంవల్ల మనమే దరిద్రులమవుతాము. ఇంగ్లీషు వాఙ్మయంలో షేక్స్పియరుకు ఒక్కనికే స్థానం? భద్రాచల రామదాసు, శాళంపాకం చిన్నయ, ఘనం సీనయ్య, గిరిరాజకవి, వీరభద్రయ్య, శొంఠి వెంకట సుబ్బయ్య మొదలైనవారు ఎందరో మహానుభావులు–వీరుగాక తమిళులుగా నుండియు ఆంధ్రధామలో కృతులొనర్చినవారు ఇంకెందరో శ్యామశాస్త్రులంటివారు.

శృంగార రసాత్మకమైన పదాలు చేసినవారు ఘటపల్లివారు, జటపల్లివారు, ఇనుకొండవారు, వేణంగివారు మొదలైనవారు, ప్రత్యేక ముద్రాంకితంగా వ్రాసిన పదములు, జావళీలు పందలుగా నున్నవి.

తాళ్లపాక అన్నమాచార్యులు తన పదాలు ఎటువంటివని చెప్పినాడోనండి మ. ప్రకృతులై శాస్త్రములై

పురాణ కథలై సుజ్ఞాన సారంబులై
యతిలోకాగమ విధులై
వివిధ మంత్రార్థ బులై నీకులై
కృతులై వేంకటశైల వల్లభ
రతిక్రీడా రహస్యంబులై
సతులై శాంతులపాక యన్నయ
వచోనూత్న క్రియల్ చెన్నగున్.

వీళ్ళ కృతులు, పదాలు కొన్ని ప్రాచ్య లిఖిత భాండాగారంలో, సాహిత్య పరిషత్ పుస్తక భాండాగారంలో, తంజావూరు పుస్తకభాండాగారంలో ఉన్నవి. అనేకాక, పుస్తకాల్లో వ్రాయకుండా వందలున్నవి. వీటిని సేరించి, పోషణచేసి, పరిష్కారంచేసి, ప్రకటించడం ఆంధ్రులకు విధాయకమైన కార్యం. అట్టి కార్యం ఆంధ్ర గాన కళాపరిషత్తు చేస్తే అసంస్థ సార్థకమై వందనీయ మవుతుంది.

ఇంకొక్కమాట ఈ సందర్భంలో, ఎంత స్వరపరచినా పాటనింటేనే పాడితేనే పాట అవుతుంది ప్రచారంలోలేని పాటలు నశించిపోతవి. కొంత కాలానికి వాటిధోరణి తెలియకపోవచ్చును. త్యాగరాజు వంటి వాగ్గేయకారుని కీర్తనలే అనేకములు వాఙ్మయంగా లభించినప్పటికి గేయంగా వాటిరూపం అజ్ఞాతంగా ఉన్నవి. గురుశిష్య పరంపరగా నేర్చిన కొందరు, వారిగృహస్థులై యున్నారు. వారు గతిస్తే ఎంతో జ్ఞానం బూడిదపాలై పోక తప్పదు. స్వరపరచడమేకాక, అపూర్వమై, వాడుకలోలేని కృతులను రికార్డుచేయిస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది

ఈ విధంగా పూర్వ ఆంధ్ర సంగీత వాఙ్మయాన్ని కాపాడడం మన మొదటి బాధ్యత.

రెండవది: ఈ వాఙ్మయంలోవున్న గుణగణాల్ని ఆంధ్రులకానికి పరిచయం చెయ్యడం. వాగ్గేయకారులు సామాన్యులు కాదు. వ్యాకరణం, ఛందస్సు అలంకార శాస్త్రములు, అన్నింట జ్ఞానము కలవారు. వారి కృతుల్లో భక్తి, శృంగారం, కరుణ, శోకం మొదలైన రసములు వ్యక్తపడుతున్నవి. విశేషించి శృంగారగేయ వాఙ్మయాన్ని, భరతశాస్త్రం, అందులో రస ప్రకరణంతో అన్వయించి విమర్శించుకుంటే ఆనంద పరవళులై పోగలం. అయితే దీనికి ఎక్కువ కృషి అవశ్యకం. నాయకనాయికాభేదాలు, స్థాయీభావ, విభావ, సాత్త్విక సంచారీభావాలు, దశావస్థలు, విలాసాది చేష్టలు వీటి నన్నింటిని దృష్టిలో వుంచుకొని చేసిన కృతులలోని స్వారస్యం మనం సంపూర్ణంగా గ్రహించాలంటే అందుకు యోగ్యత మొదట సంపాదించుకోవాలి.

ధీరోదాత్తుడంటే ఎట్టివాడో, అభిసారిక అంటే ఎట్టిదో, విప్రలంభం అంటే ఏమో తెలియకపోతే క్షేత్రజ్ఞపదాలలో ఉండేరసం, రామణీయకం ఎలా బోధపడుతుంది? మరిన్నీ, ఈ శృంగారవాఙ్మయం నాట్యంతో చాలావరకు సంబంధం గలది. గీతవాదిత్ర నృత్యానాం త్రయం సంగీత ముచ్య

1947 లో మీ అదృష్టము

